ప్రజాశక్తి

శుక్రవారం 20 జూన్ 2025

8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

కౌలు రైతు దిగాలు

● వ్యవసాయంపై నిరాశక్తత ● చుట్టుముడుతున్న సమస్యలు
● మూడేళ్లుగా నష్టాలే ● తెగుళ్లు, పెట్టుబడుల పెరుగుదల ● ధరలేక నిరాశ

ప్రజాశక్తి - వత్సవాయి : మిర్చి పంట దిగుబడులు బాగా తగ్గిపోవడం, పెట్టిన పెట్టుబడులు కూడా సరిగా రాకపోవడం తీవ్ర నష్టాల్లో కూరుకుపోయిన కౌలు రైతులు ఈ ఏడాది పంటల సాగుకు ఆసక్తి చూపడంలేదు. పొలాలను కౌలుకు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారు. వర్షపాతం సాధారణంగా ఉంటుందన్న ప్రభుత్వ అంచనాలతో ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయి మండలంలో భూ యజమానులు తమ పొలాలను కౌలుకు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నా, కౌలు రైతులు మాత్రం పంటల సాగుపై మాత్రం నిరాశక్తత చూపుతున్నారు. గత ఏడాది కౌలు ధరలు ఎకరానికి రూ.15 వేల నుంచి (మిగతా 2లో)

జైలులో వంశీకి అస్వస్థత

ప్రభుత్వాస్పత్రికి తరలింపు

విజయవాడ + నగరంలోని జిల్లా జైలులో గన్నవరం మాజీ ఎంఎల్‌ఎ వల్లభనేని వంశీ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. దీంతో జిల్లా జైలు అధికారులు ఆయనను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వాంతులు, విరోచనాలు, డీ హైడ్రేషన్‌తో వంశీ బాధ పడుతున్నారు. ప్రభుత్వాస్పత్రిలో వంశీకి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. వంశీ ఆరోగ్య విషయమై ఆయన కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఆయన గత నెలలో కూడా తీవ్ర అస్వస్థత గురయ్యారు. ఆయుష్ ఆసుపత్రిలో వంశీకి చికిత్స అందించిన ఆయుష్ ఆస్పత్రి వైద్యులు పల్మనాలజీ, జనరల్ మెడిసిన్, కార్డియాలజీకి సంబంధించిన టెస్టులు చేశారు. పలు రక్త పరీక్షలతో స్లీప్ మానిటరింగ్ టెస్ట్, ఎమ్మారై నిర్వహించారు. ఈ టెస్టుల్లో వంశీ ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్ వల్ల నీరు చేరినట్లు నిర్ధారించారు. దీంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించారు. ఆస్పత్రిలో చికిత్స పొందిన తర్వాత ఈనెల 2న డిశ్చార్జ్ అయ్యారు. అనంతరం వంశీని పోలీసులు జిల్లా జైలుకు తరలించారు.

వార్త 2లో

బిజెపి ఎంఎల్‌ఎపై చర్యలు తీసుకోవాలి

కెవిపిఎస్ ధర్నాలో నేతల డిమాండ్

గేట్ వే ఆఫ్ అమరావతిగా మచిలీపట్నం : మంత్రి కొల్లు

వార్త 5లో

గురుకులాల్లో మిగిలిన సీట్ల అడ్మిషన్లకు 25న రాత పరీక్ష

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 6, 7, 8, 9వ తరగతుల్లో మిగిలిన సీట్ల అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న బాలురకు కృష్ణారావుపాలెంలో, బాలికలకు కుంటముక్కలలో ఈనెల 25వ తేదీన రాత పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా సమన్వయ అధికారి ఏ మురళీకష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి పరీక్ష రాసిన బాలికలకు ఈనెల 22న కుంటముక్కలలో, బాలురకు కృష్ణారావుపాలెంలో ఈనెల 23న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్ష రాసిన బాలికలకు ఈనెల 26న కుంటముక్కలలో, బాలురకు ఈనెల 27న కృష్ణారావుపాలెంలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామని తెలిపారు. స్పాట్ అడ్మిషన్ ప్రవేశ పరీక్ష రాసిన వారికే ఈఅవకాశం ఉంటుందని తెలిపారు.

బిజెపి ఎంఎల్ఎపై చర్యలు తీసుకోవాలి

ధర్నాలో కెవిపిఎస్ నేతల డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : బిజెపి నేతలు మతోన్మాదం, కులోన్మాదతో పెట్రేగి పోతున్నారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర అధ్యక్షులు ఒ.నల్లప్ప విమర్శించారు. ఆదోని మండలం దానపురం గ్రామంలో దళిద సర్పంచ్ చంద్రశేఖర్‌ను వేదిక పైకి ఎక్కనీయకుండా అవమానించిన ఆదోని బిజెపి శాసనసభ్యులు పార్థసారథిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యాన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.నటరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నల్లప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనాకాలంలో ఎస్‌సి, ఎస్‌టిలపై దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయన్నారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.డి.ఆనందబాబు మాట్లాడుతూ ఎంఎల్‌ఎ పార్థసారథిపై వెంటనే పోలీసులు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రఘురామ్ మాట్లాడుతూ ప్రజలను విభజించు పాలించు రీతిన బిజెపి నేతల తీరు ఉందన్నారు. డప్పుకళకారుల రాష్ట్ర కార్యదర్శి గుండిమెడ క్రాంతి కుమార్ దళితులను అవమానించడం బిజెపి నేతలకు పరిపాటిగా మారిందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటా కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్‌ను వేదికపై కూర్చోవడానికి అవకాశం ఇవ్వకపోవడం నేరంగా భావించాలన్నారు. ఇలాంటి ఆటలు సాగనివ్వకుండా అడ్డుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో లోక జనశక్తి పార్టీ నాయకులు చింత వెంకటేశ్వర్లు, అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు, ఎన్టీఆర్ జిల్లా నాయకులు డి.వి.వరప్రసాద్, కె ఆదామ్, పరస విజయ్ తదితరులు పాల్గొన్నారు.

విపత్తులపై సిబ్బందికి శిక్షణ అవసరం

విఎంసి ఇన్ఛార్జి కమిషనర్ చంద్రశేఖర్

ప్రజాశక్తి-విజయవాడ : గత ఏడాది ఆగస్టు, సెప్టెంబర్లలో భారీ వర్షాలు సంభవించి, వరదలు వచ్చిన నేపధ్యంలో ఈ సంవత్సరం ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా లోతట్టు ప్రాంతాలు, కొండవాలు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఆఫీసర్లకు డిజాస్టర్ రిస్క్ రెడక్షన్ ట్రైనింగ్ నిర్వహించాలని విజయవాడ నగర పాలక సంస్థ ఇన్ఛార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ ఆదేశించారు. ఫస్ట్ ఎయిడ్, సెర్చ్ అండ్ రెస్క్యూ, ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్, ఎమర్జెన్సీ ఫీడింగ్ అండ్ వెల్ఫేర్, కమ్యూనికేషన్ అండ్ డామేజ్ అసిస్టెంట్ తదితర అంశాలతో కూడిన ట్రైనింగ్ ప్రతి వర్డ్ అధికారికి ఇవ్వాలని ఆదేశించారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 23లో తట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఇందిరానగర్ కాలనీ, రామకష్ణాపురం, ఉడా కాలనీ, రాజరాజేశ్వరి పేట, ఆంధ్రప్రభ కాలనీ, మధ్యకట్ట,ఎల్బీఎస్ నగర్, లూనా సెంటర్, నందమూరి నగర్, అజిత్ సింగ్ నగర్, సుబ్బరాజు నగర్, దేవినగర్, పటేల్ నగర్, జ్యోతి నగర్, ఊర్మిళా నగర్, పాత రాజరాజేశ్వరి పేట, మిల్క్ ఫ్యాక్టరీ ఏరియా, రాజరాజేశ్వరి నగర్, మహానాడు రోడ్, బ్యాంక్ కాలనీ, ఏపీఐఐసీ కాలనీ, కష్ణలంక, రామలింగేశ్వర నగర్ ప్రాంతాలను లోతట్టు ప్రాంతాలుగా గుర్తించారు, అక్కడున్న ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

నది పక్కన భవన నిర్మాణ వ్యర్థాలు డంపింగ్ చేయొద్దు

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో ఎవరైనా అక్రమంగా భవన నిర్మాణ వ్యర్థాలు నదీ పరివాహక ప్రాంతంలో డంపింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హెచ్చరించారు. సంబంధిత వ్యక్తులకు భారీగా జరిమానా విధిస్తామన్నారు. రామలింగేశ్వర నగర్ శ్మశాన వాటిక దిగువన ఉన్న రిటైనింగ్ వాల్ పక్కన నదీ గర్భంలో భవన నిర్మాణ వ్యర్థాలు డంపింగ్ చేస్తున్న ప్రదేశాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈనెల 23న నగరంలోని బిల్డర్ల అసోసియేషన్‌తో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఇఇ సామ్రాజ్యం, ఇన్ఛార్జి సిఎంహెచ్ఓ డాక్టర్ గోపాల్ నాయక్, శానిటరీ ఇనిస్పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యలు పరిష్కరించండి

సిఎంకు బిబిఎ వినతి

ప్రజాశక్తి - విజయవాడ : ది బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎకె బాషా, సీనియర్ న్యాయవాది, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి రామకష్ణ ప్రసాద్ గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిశారు. న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని సిఎంకు విజ్ఞప్తి చేశారు. రాజధానిలో డిఆర్‌టిఎ కోర్టు ఏర్పాటుకు త్వరగా చర్యలు తీసుకోవాలని, భారతీయ న్యాయ సంహిత చట్టం వల్ల ఎన్నో దశాబ్దాలుగా విజయవాడలో కొనసాగుతున్న క్రిమినల్ కోర్టు అప్పిలేట్ అథారిటీని విజయవాడ మెట్రోపాలిటన్ సిటీకి బైఫర్‌కేషన్ ద్వారా మళ్లీ తీసుకురావాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడిన న్యాయవాదులకు ప్రభుత్వం తరుపున పక్కా గహాలు ఏర్పాటుచేయాలని, ఎపి న్యాయవాదులకు లైఫ్ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిబిఎ ప్రధాన కార్యదర్శి కె.వెంకటరంగారావు, వైస్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాసరావు, ట్రెజరర్ ముద్దాడ సత్యనారాయణ, కమర్షియల్ కోర్టు ప్రభుత్వ న్యాయవాది శాఖమూరి పూర్ణచంద్ర రావు పాల్గొన్నారు.

27 మంది వాహనదారులకు జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : 2వ, 4వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 27 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన చోదకులను గురువారం ఆరో అడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 27 మందిలో ఆరుగురికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున మొత్తం రూ.90 వేలు, మిగిలిన 21 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.2.10 లక్షలు జరిమానాగా విధించారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని, పెట్టిన స్మార్ట్ మీటర్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఎం ఆధ్వర్యాన మధురానగర్ 31వ డివిజన్ పసుపుతోటలో ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆదానీ కంపెనీ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో ప్రజలకు వేల కోట్ల రూపాయల భారం పడుతుందన్నారు. ఈ సందర్భంగా స్థానికులు రాఘవులు, లక్ష్మి, చంద్రావతిచ, మాధవి, డి.రామారావు పాల్గొన్నారు.

యోగా దినోత్సవానికి ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పండుగలా నిర్వహించేలా ఏర్పాట్లు చేసి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఈనెల 21న అంతార్జాతీయ యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లావ్యాప్తంగా నిర్వహించే యోగాపై గురువారం నగరంలోని కలెక్టరేట్ నుండి మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడివోలతో జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియలు వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. డిపివో పి. లావణ్య కుమారి గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి పాల్గొన్నారు.

నిత్య జీవితంలో యోగా భాగం కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : మన జీవిత పుస్తకంలోని ప్రతి పేజీలో యోగా ఉండాలని, ప్రతి ఒక్కరూ కామన్ యోగా ప్రోటోకాల్ యోగాను జీవనవిధానంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. గురువారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని వార్డు సచివాలయాల ప్లానింగ్ కార్యదర్శులు, యోగా ఔత్సాహికులతో కలిసి యోగాసనాలు వేశారు. డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, ఎన్‌సీసీ జిల్లా సమన్వయకర్త డా. కె.రమేష్, ఫిజికల్ డైరెక్టర్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్య రహిత సమాజానికి కృషి : లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం కృషిచేస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ... ఆకర్ష ఫౌండేషన్, హెల్త్ కేర్, నవజీవన్ బాల భవన్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. డాక్టర్ శంకర్ (ఆకర్ష ఫౌండేషన్), హెల్త్ కేర్ ఎన్జీవో, నవజీవన్ బాల భవన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు రెవెన్యూ డే ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ : రెవెన్యూ డే సందర్భంగా శుక్రవారం పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీని నిర్వహిస్తామని తెలిపారు. 10.30 గంటలకు కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం, ఛాయాచిత్ర ప్రదర్శన, విశేష ప్రతిభ కనపరిచిన అధికారులకు సత్కారం వంటి ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్‌ఏ) జిల్లా ప్రత్యేకాధికారి జి.జయలక్ష్మీ, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, ఏపి రెవెన్యూ సర్వీసస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొంటారని తెలిపారు.

కాల్వలు, చెరువుల ఆక్రమణల తొలగింపు : జెసి ఇలక్కియ

ప్రజాశక్తి-విజయవాడ : కాల్వలు, చెరువుల వెంబడి ఆక్రమణలను గుర్తించి, తొలగించేందుకు కార్యాచరణ రూపొందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. గురువారం జాయింట్ కలెక్టర్, జిల్లా వాచ్‌డాగ్ కమిటీ కన్వీనర్ ఎస్.ఇలక్కియ కమిటీ సభ్యులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జీవోఎంఎస్ నెం.386 ద్వారా నీటి వనరులు, చెరువుల బెడ్‌లను ఆక్రమణల నుంచి రక్షించేందుకు జిల్లాస్థాయి వాచ్‌డాగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కమిటీ ప్రతి నీటి వనరు, చెరువు బెడ్‌ల పరిస్థితిని సమీక్షించి, ప్రభుత్వానికి త్రైమాసిక నివేదిక సమర్పించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని కాల్వలు, చెరువులు వెంబడి ఆక్రమణల ద్వారా ఏర్పాటుచేసుకున్న శాశ్వత/తాత్కాలిక నిర్మాణాలను గుర్తించి, జాబితా రూపొందించాలని ఆదేశించారు. ప్రతినెలా నిర్ణీత సమయంలో కమిటీ సమావేశమై ఆక్రమణలను గుర్తించడంతో పాటు తొలగించేందుకు కార్యాచరణ చేపట్టాల్సిందిగా తాజా సమావేశంలో నిర్ణయించినట్లు పేర్కొన్నారు. గౌరవ హైకోర్టు ఉత్తర్వు ప్రకారం తీసుకోవాల్సిన చర్యలపైనా కమిటీ చర్చించింది. సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు, ప్రజారోగ్య ఇంజనీర్ డిపార్ట్‌మెంట్, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతు దిగాలు

(మొదటి పేజీ తరువాయి)

రూ.40 వేల వరకు పలికాయి. ఇప్పుడు ఎకరానికి రూ.15 వేల నుండి రూ.25 వేల వరకే పలుకుతున్నాయి. కౌలు ధరలు తగ్గినా కౌలు రైతులు ముందుకు రావడం లేదు. వత్సవాయి మండలంలో 2,500 మందికిపైగా కౌలు రైతులున్నారు. రెండేళ్ల క్రితం పంటలు సరిగా పడటం లేదు. గత ఏడాది మిర్చి సాగు చేసిన కౌలు రైతులను నల్లి తెగులు నట్టేట ముంచింది. ఆ తెగులుతో కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొందరికి పెట్టుబడులు మాత్రమే వచ్చాయి. దిగుబడి వచ్చిన కొద్దిపాటి మిర్చి కూడా చేతికి వచ్చే సమయానికి ధరలు తగ్గిపోవడంతో మరికొందరు కౌలు రైతులు డీలాపడ్డారు. దీంతో ఎప్పటికైనా ధర పెరుగుతుందన్న ఆశతో కోల్డు స్టోరేజీలో నిల్వ ఉంచారు. ఇలా గత మూడేళ్ల నుండి కౌలు రైతులు, రైతులకు వ్యవసాయం తీవ్ర నష్టాలను మిగులుస్తోంది. ఈ నేపథ్యంలోనే కౌలు ధరలు తగ్గినా పొలాలను సాగుకు తీసుకోవడంలేదు. గత సంవత్సరం 10 ఎకరాల్లో వ్యవసాయం చేసిన కౌలు రైతులు ఈ ఏడాది ఐదెకరాలతోనే సరిపెట్టుకుంటున్నారు. దీంతో భూయజమానులు "మాపొలం తీసుకోండి" అంటూ కౌలు రైతుల చుట్టూ తిరుగుతున్నారు. గత సంవత్సరం కౌలు భూములకు ముందుగానే కౌలు చెల్లించేవారు.

ఈ సంవత్సరం మాత్రం సగం ముందుగా ఇచ్చి,. మిగతా సగం పంటల మీద ఇవ్వండని రైతులే చెబుతున్నారు. కొందరు కౌలు రైతులు ఆ విధంగా ఒప్పందాలు చేసుకుంటున్నారు.

కౌలు ధరల్లో ఎగుడుదిగుడు

మూడేళ్ల క్రితం ఎకరానికి కౌలు ధర రూ.15 వేల నుండి రూ.20 వేల వరకు ఉండేది. రెండేళ్ల క్రితం రూ.30 వేల నుండి రూ.50 వేలకు ధర పలికింది. గత ఏడాది రూ.30 వేల నుండి రూ.40 వేల వరకు పలికింది. ఈ ఏడాది రూ.15 వేల నుండి రూ.25 వేల వరకు పడిపోయింది. గత సంవత్సరం మిర్చి పంట కళ్ళల్లోనే ధర లేకపోవడంతో తేజ మిర్చి 100 కిలోలు రూ.10 వేలు - రూ.12 వేల మధ్య ధర పలికింది. లావు మిర్చి క్వింటా రూ.8 వేల నుండి రూ.10 వేల వరకు ధర పలికింది. కానీ ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్‌ల్లో మిర్చి ధర పడిపోయింది. దీంతో కొందరు రైతులు కోల్డ్‌స్టోరేజీల్లో మిర్చి పంటను నిల్వ ఉంచుకున్నారు. చిన్న, సన్నకారు రైతులు పంటలను కల్లాల్లోనే అమ్ముకున్నారు.

భారీగా పెరిగిన పెట్టుబడులు

పంటల సాగుకు పెట్టుబడులు అమాంతం పెరుగుతున్నాయి. కాంప్లెక్స్ ఎరువులు, పురుగు మందుల ధరలు రైతులను కలవర పెడుతున్నాయి. ఒక మందు కట్ట రూ.100 నుండి రూ.200 వరకు ఉండగా, డీలర్లు రూ.50 నుండి రూ.100 వరకు అదనంగా వసూలు చేస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారు. ప్రతి సంవత్సరం పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతుండడంతో ట్రాక్టర్ కిరాయిలు కూడా పెంచుతున్నారు. ఎకరానికి దుక్కి దున్నటానికి రూ.5 వేలు, గొర్రు గుంటక రూ.2 వేలు, దమ్ముకు రూ.2,500 తీసుకుంటున్నారు.

NAME CHANGE

I, SALLURI VENKAMMA, W/o. SALLURI (LATE) JAMES resident of D.No.20- 4-167, Near Ayodhya Nagar, Vijayawada, NTR District A.P-520003, have change my name SALLURI VENKAMMA to SALLURI THOMASAMMA, same as intimated general Public

పేరు మార్పు / సవరణ

నేను ఘంటసాల పావని W/o ఘంటసాల రాంబాబు డోర్ నెంబర్ 2-13, ఉల్లిపాలెం గ్రామం, కోడూరు మండలం కృష్ణాజిల్లా నా అసలు పేరు ఘంటసాల పావని గ్రామీణ పోస్ట్ ఆఫీస్ లో ఘంటసాల పావని కి బదులుగా ఘంటసాల పాములు అని పడింది. కానీ నా యొక్క ఆధార్ కార్డు మరియు బ్యాంకు ఖాతాలో ఘంటసాల పావని అని ఉంది. కానీ పోస్ట్ ఆఫీస్ లో పాములు అని తప్పుగా పడింది. కాబట్టి నా అసలు పేరు ఘంటసాల పావని

ఇట్లు
ఘంటసాల పావని
7095640325

త్వరలో ఆర్ఓబి అనుబంధ రహదారుల పనులు : రాము

ఆర్ఓబి అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాము

ప్రజాశక్తి-గుడివాడ: పట్టణ పరిధిలోని ఎన్.హెచ్ రహదారుల అభివద్ధి పనులు అతి త్వరలో ప్రారంభం కానున్నాయని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక టిడిపి కార్యాలయంలో నేషనల్ హైవే అధికారులతో ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారుల నిర్మాణ పనుల పురోగతిపై ఎమ్మెల్యే రాము అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని రహదారుల అభివద్ధి పనుల ఆలస్యంపై అధికారులను ప్రశ్నించారు. రోడ్ల నిర్మాణ పనులకు సాంకేతిక సమస్యలు ఉన్నాయని తెలపడంతో జాతీయ రహదారుల రీజినల్ ఆర్వో రాకేష్‌కుమార్, ఎంపీ వల్లభనేని బాలశౌరిలతో ఎమ్మెల్యే రాము ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ దుమ్ములేని రహదారుల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఆర్ఓబి అనుబంధ రహదారుల నిర్మాణ పనులు ప్రారంభం అవుతున్నాయని, రహదారుల అభివద్ధికి ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంపై ప్రత్యేకంగా దష్టి పెట్టినట్లు చెప్పారు. ఆర్ఓబి నుండి బస్టాండ్, ఓల్డ్ బైపాస్ రోడ్డు తదితర ప్రాంతాల్లో అనుబంధ రహదారుల అభివద్ధికి కాంట్రాక్ట్ సంస్థలు పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. పట్టణంలోని ప్రధాన రహదారుల అభివద్ధికి ఫైనాన్షియల్ అప్రూవల్స్ కూడా వచ్చాయని, ఇతర ప్రాజెక్టులతో ముడిపడి ఉండడంతో ఆలస్యం అవుతుందన్నారు. ఎంపీ బాలశౌరి సహకారంతో ఉన్నతాధికారులతో మాట్లాడి సాంకేతిక సమస్యల పరిష్కారానికి కషి చేస్తున్నానన్నారు. ఈ రివ్యూ సమావేశంలో ఎన్.హెచ్ డిఇ సత్యనారాయణ, ఏఇ శరత్, మున్సిపల్ ఇంజనీర్ ఎఎస్ఎన్ ప్రసాద్, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, పంద్రాజు సాంబయ్య, మున్సిపల్ ఏఇలు శ్రావణ్‌కుమార్, రాజేష్, కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులు దివాకర్, నిరంజన్, వల్లభనేని కన్స్ట్రక్షన్స్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గన్నవరం: విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో 33/11కేవీ వీరపనేనిగూడెం సబ్ స్టేషన్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడునని విద్యుత్ శాఖ ఏఈ రాజు తెలిపారు. శుక్రవారం ఉదయం 7:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వీరపనేనిగూడెం, తెంపల్లి, బల్లిపర్రు, మర్లపాలెం హౌసింగ్ కాలనీ, మెట్లపల్లి, కొత్తగూడెం, చింతగుంట, కంద్రిక, చిక్కవరం, ఉష స్పిన్నింగ్ మిల్, జై శ్రీ పాలిమర్స్, గొల్లనపల్లి, బిబి గూడెం ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యుత్ స్తంభాలు తొలగింపు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: మండలంలోని దేవరపల్లి గ్రామంలో ఓ వ్యక్తి విద్యుత్ స్తంభాలతో పశువుల షెడ్డు నిర్మించిన దానిపై మండల విద్యుత్ శాఖ అధికారి దేవదాసు వివరణ ఇచ్చారు. దేవరపల్లి గ్రామంలో ఓ వ్యక్తి పొలంలో 2018 హెచ్‌విడిఎస్ స్కీం పని జరిగిందని, ఆ సమయంలో విరిగిపోయిన స్తంభాలను వారి పొలంలో వదిలిపెట్టి వెళ్లామని తెలిపారు. విరిగిపోయిన రెండు స్తంభాలను పశువుల షెడ్డు నిర్మాణానికి ఉపయోగించారని తెలిపారు. ఈ విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే షెడ్డుకు ఉపయోగించిన స్తంభాలను తొలగించి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలోని 4,470 ప్రదేశాల్లో ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని తన ఛాంబర్ నుండి సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో జూమ్ సమావేశం నిర్వహించి యోగాంధ్ర, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, తల్లికి వందనం కార్యక్రమాలపై పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో యోగా కార్యక్రమం తప్పనిసరిగా జరగాలన్నారు. పేర్లు నమోదు చేసుకున్న పౌరులందరూ పాల్గొనేలా చొరవ చూపాలన్నారు. తాడిగడప, ఉయ్యూరు మున్సిపాలిటీలలో, బంటుమిల్లి, మొవ్వ, నాగాయలంక మండలాల్లో శిక్షణా తరగతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. బంటుమిల్లి, నాగాయలంక, నందివాడ, తోట్లవల్లేరు పమిడిముక్కల మండలాల్లో వేదిక నమోదు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాస్థాయి యోగా కార్యక్రమాన్ని ఉయ్యూరులోని విశ్వశాంతి విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని, అక్కడ అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కూడా అదే రోజు నిర్వహించాల్సి ఉన్నందున యోగా కార్యక్రమం పూర్తయ్యాక వేదిక పరిసరాలు అంతా కూడా పరిశుభ్రం చేయాలని, మొక్కలను నాటాలని, స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించాలని, స్వచ్ఛ ఆంధ్ర ఆరోగ్య అంశాలపై సందేశాలు ఇవ్వాలని సూచించారు. తల్లికి వందనం పథకానికి సంబంధించి జిల్లాలో ఇంకనూ తల్లులు చనిపోయిన కేసులు 409 పెండింగ్లో ఉన్నాయన్నారు. ముఖ్యంగా తాడిగడప, పెడన మున్సిపాలిటీలలో కత్తివెన్ను మండలంలో ఉన్నాయని, వాటిని సత్వరమే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, డీఈవో పివిజే రామారావు, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా సమన్వయకర్త రవికాంత్ పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్త కుటుంబానికి బీమా అందజేత

ప్రజాశక్తి-గుడివాడ: దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా కార్యకర్తల సంక్షేమనిధి టిడిపికి మాత్రమే ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం స్థానిక ఏలూరురోడ్డులోని ప్రజావేదిక టిడిపి కార్యాలయంలో ఇటీవల ప్రమాదంలో మరణించిన నందివాడ మండలం అరిపిరాల గ్రామానికి చెందిన కొసనం నరసింహారావు కుటుంబ సభ్యుల ఖాతాలో టిడిపి సంక్షేమ నిధి నుండి ఐదు లక్షల ఇన్సూరెన్స్ నగదు జమ అవడంతో చెక్‌ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహులు కుటుంబ సభ్యుడు అఖిల్ శేష్‌కుమార్, పార్టీ నాయకులు చింత కమలయ్య, అందుగుల యేసుపాదం, మద్దాల రాజేష్, రామకుమారి, సాల్మన్‌రాజు, గుల్లపల్లి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: సికిల్ సెల్ వ్యాధిపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ టి.సాయి ప్రసన్న అన్నారు. గురువారం ప్రపంచ సికిల్ సెల్ అనిమియా డే సందర్భంగా ఏఎన్ఎం, ఆశాలు, ఉపాధ్యాయులు,

విద్యార్థులతో కలిసి తోట్లవల్లూరు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలని, సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఆరోగ్య విద్యా బోధనా స్కూల్ టీచర్లకు మీటింగ్ ఏర్పాటు చేసి వారికి సమాజంలోని ఎస్ టి జనాభా వారికి సికిల్ సెల్ అనీమియా ముప్పు గురించి రక్త పరీక్షలు ఉచితంగా జరిపి అవసరమైన మందులు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు విజయశ్రీ, సిహెచ్ఓ పద్మావతి, హెచ్ఎస్ అనిల్‌కుమార్, దివ్యలత తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలనకు కృషి చేయాలని వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఖిల అన్నారు. గురువారం మండలంలోని కపిలేశ్వరపురం, వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనీమయా వ్యాధిపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. చిన్న పిల్లల్లో ఈ వ్యాధి వస్తుందని రక్తహీనత వల్ల సమస్యలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సాయిరాం, కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కృష్ణమూర్తి, ఝాన్సీ, కృష్ణమోహన్, కమల పాల్గొన్నారు.

లంకా కాళిదాసు వర్ధంతి

ప్రజాశక్తి-గుడివాడ : లంకా కాళిదాసు తన జీవితాన్ని పార్టీకి అంకితం చేశారని పలువురు వక్తలు అన్నారు. లంకా కాళిదాసు రెండో వర్ధంతి సభను సిపిఎం కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి అధ్యక్షత వహించారు. ముందుగా కాళిదాసు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పామర్రు సిపిఎం నాయకులు ఓ గంగాధర్, సిపిఎం సీనియర్ నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి, పట్టణ కమిటీ సభ్యురాలు పి రజిని, ఎల్ సురేంద్ర, డైట్ మాజీ ప్రిన్సిపాల్ ఆంజనేయులు, కవి బ్యాంకు మాజీ మేనేజర్ బసవేశ్వరరావు, అంకెం వెంకటరావు, యలమర్తి కోటేశ్వరరావు, ఎం సుబ్బారావు, సాంబశివరావు, పోతురాజు, బిల్డింగ్ వర్కర్స్ సీనియర్ అధ్యక్షులు ఓ సీతారాములు, ప్రజానాట్యమండలి నాయకురాలు పి వీరమ్మ, సాహితీ స్రవంతి గౌరవ అధ్యక్షులు అవిర్నేని వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం తదితరులు పాల్గొన్నారు.

టిడిపి గ్రామ కమిటీల ఎన్నిక

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ మండల పరిధిలోని టిడిపి గ్రామ కమిటీల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. బుధవారం సాయంత్రం మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో దివి సోషల్ క్లబ్ ప్రాంగణంలో పెడన టిడిపి నాయకులు బొర్రా విశ్వేశ్వరరావు పర్యవేక్షణలో ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ అవనిగడ్డ మండలంలో పది గ్రామాలకు చెందిన టిడిపి అధ్యక్షులను, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. రెండు గ్రామాలకు చెందిన అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక వాయిదా పడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

9న బంద్‌ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలో స్మార్ట్ మీటర్లు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ జులై 9న గుడ్లవల్లేరు బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ అంగలూరు రంగారావు ఇంటి సెంటర్‌లో కెవిపిఎస్, మత్స్య సొసైటీల ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల ఉపాధ్యక్షులు దావులూరి అజయాకర్ మాట్లాడుతూ గుడ్లవల్లేరు మండల కేంద్రంలో దుకాణాలకు బలవంతంగా స్మార్ట్‌మీటర్లు బిగిస్తున్నారని అన్నారు. దీనిని అడ్డుకోవాలని, 9న గుడివాడ బంద్‌కు మద్దతుగా గుడ్లవల్లేరులోనూ బంద్ నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద ఓగిరాల రంగారావు, చేపల సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు దావులూరి ప్రసాద్‌రావు, లారీ డ్రైవర్స్ యూనియన్ మండల అధ్యక్షులు దాసి నరసింహారావు, కౌలు రైతు సంఘం మండల గౌరవాధ్యక్షులు మామిడి బాబూరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు చిలుముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటెలిజెంట్ సిస్టమ్స్ డిజైన్‌పై వర్క్‌షాప్

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో గురువారం ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌తో రియల్- వరల్డ్ ఇన్ సైడ్స్ అనే అంశంపై కళాశాల అధ్యాపకులకు ఒకరోజు వర్క్ షాపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇందిరా గాంధీ ఢిల్లీ టెక్నికల్ యూనివర్సిటీ ఫర్ ఉమెన్ సి.ఎస్.ఈ. విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎస్.రామనారాయణ రెడ్డి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంబెడెడ్ సిస్టమ్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌లో అధ్యాపక నైపుణ్యాన్ని పెంపొందించడం, రియల్-టైమ్ అప్లికేషన్లు, ఉత్పత్తి, అభివృద్ధిపై దృష్టి సారించడం లక్ష్యంగా పెట్టుకుంటుందని తెలిపారు. ఎంబెడెడ్ సి అండ్ అసెంబ్లీ ఫర్ ప్రొడక్ట్ డిజైన్ ఐఒటి సిస్టమ్ డిజైన్, యూజ్-కేసెస్‌పై ఇంటరాక్టివ్ సెషన్‌లు, విద్యా ఆవిష్కరణల్లో ఐఒటి పాత్ర గురించి విపులంగా విశదీకరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ ఇలాంటి వర్కుషాప్‌లలో అధ్యాపకులు పాల్గొని వాటిలో అంశాలను నేర్చుకొని విద్యార్థులకు అర్ధమయ్యేలా బోధించాలన్నారు. తద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించిన వారవుతారన్నారు. ఈ కార్యక్రమానికి సి.ఎస్.హెచ్. ఓ.డి ఈ డా.ఎస్. నాగార్జున రెడ్డి కన్వీనర్‌గా, సమన్వయకర్తలు డాక్టర్ సిహెచ్.వెంకట నారాయణ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లుగా డి.అనిల్ కుమార్, ఎం.గాయత్రి వ్యవహరించగా వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్ కమ్యూనిటీ సర్వే

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం కేంద్రం పరిధిలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం పరిధిలో ఫ్లోరోసిస్ కమ్యూనిటీ సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి సర్వే చేశారు. స్థానికంగా మినరల్ వాటర్ ప్లాంట్స్ తనిఖీ చేశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, వచ్చిన పిల్లలకు దంత పరీక్షలు చేశారు. ఇందులో భాగంగా, జిల్లా ఫ్లూరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ బద్రినాథ్, రెడ్డిగూడెం ఆరోగ్య కేంద్రం డాక్టర్ మణిబాబు సిహెచ్‌ఒ.శ్యాంసుందరరావు, సూపర్‌వైజర్స్ రాంకుమార్, భవాని, స్టాఫ్ నర్స్ భవాని, పిహెచ్‌సి సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్ మాధురి పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరు మండలం చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చౌటపల్లి గ్రామంలో ఫ్లోరోసిస్ కమ్యూనిటీ సర్వేను జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ బద్రీనాథ్ క్షేత్రస్థాయిలో గురువారం నిర్వహించారు. ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది చేస్తున్న ఇంటింటికీ సర్వేను ఆయన తనిఖీ చేశారు. పాఠశాలల్లోని పిల్లలకు దంత పరీక్షలు నిర్వహించి తగు సూచనలిచ్చారు. మినరల్ వాటర్ ప్లాంట్స్ పరిశీంచి సిబ్బందికి తగు చూచనలు చేశారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్ పి.మధుసూదనరెడ్డి, ఎల్టీ కాంతారావు, ఎఎన్‌ఎం.అరుణ, ఆశ కార్యకర్త ఉషారాణి పాల్గొన్నారు.

బదిలీ అవకాశం ఇవ్వాలని ఆందోళన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ప్రభుత్వం జీవో నెంబర్ 5 ను సవరించి పట్టణాల్లో సొంత వార్డు కాకుండా, సచివాలయం టు సచివాలయం బదిలీకి అవకాశం ఇవ్వాలని సంబంధిత ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం రెండో రోజు నల్లబ్యాడ్జీలతో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలకు జిఓ నెంబరు 5ను ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఈ జీవోలో సొంత మండలంలో ఏ ఉద్యోగికి పోస్టింగ్ ఇవ్వరాదు అనే నిబంధన ఉండటంతో పట్టణ ప్రాంతంలో, ఆ పట్టణ రెవెన్యూ మండల రూరల్‌లో నివసించే వార్డు సచివాలయ ఉద్యోగి అర్బన్‌లో ఎప్పటికీ ఉద్యోగం చేసే అవకాశం లేదన్నారు. దీంతో సచివాలయ ఉద్యోగులు ఎంతో ఆందోళన చెందుతున్నారన్నారు. జగ్గయ్యపేట మున్సిపాలిటీ సచివాలయ ఉద్యోగులందరూ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో 2వ రోజు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు ఇచ్చారు. 14 వార్డు సచివాలయంల ఉద్యోగులు పాల్గొన్నారు.

న్యాయవాదికి పరామర్శ

ప్రజాశక్తి- నందిగామ : ప్రముఖ న్యాయవాది మన్నెం నారాయణరావును ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం పరామర్శించారు. పదవ వార్డు నందు ఇటీవల కాలంలో హార్ట్ సర్జరీ అయ్యి ఇంటిలో విశ్రాంతి తీసుకొంటున్న న్యాయవాది మన్నెం నారాయణరావును పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అడిగి తెలుసుకున్నారు. సౌమ్య వెంట నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, న్యాయవాదులు ఉన్నారు.

మట్టి అక్రమ తవ్వకాలపై నిరసన

నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని పాతనాగులూరు - కొత్త నాగులూరు గ్రామాల్లో అక్రమంగా ఇటుక బట్టీలకు తరలిస్తున్న మట్టి తవ్వకాలపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురువారం స్థానికులు అక్రమ మట్టి డంపింగ్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజల అవసరాల కోసం మట్టి తోలుకుంటే స్థానిక అధికార పార్టీ నాయకులు కేసులు నమోదు చేయిస్తున్నారని, కానీ ఇప్పుడు వ్యాపారం కోసం చెరువుల్లో మట్టిని కొల్లగొడుతుంటే ఎవరూ అడ్డుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. మట్టి అక్రమ తోలకాల వల్ల విజయవాడ - విస్సన్నపేట ఆర్‌అండ్‌బి రహదారి మట్టితో నిండిపోయిందనీ, వర్షం వస్తే ద్విచక్ర వాహనాలు, ఆటోలు ప్రమాదాలకు గురౌతున్నాయని అన్నారు. ప్రకృతి సహజ సంపదను ఇంతలా దోచుకుంటుంటే ఏ అధికారి, ప్రజాప్రతినిధులు అడ్డుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామంలో ఉన్న చెరువుల్లో జీవాలకు తాగునీరు, రైతులకు సాగునీరు లేకుండా చేసి చెరువుల్లోని మట్టిని తమ వ్యాపారాల కోసం దోచుకుంటున్నారనీ, రాబోయే నాలుగు సంవత్సరాల్లో మట్టి మాఫియా చెలరేగుతుందని అన్నారు. కనుక అధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలు అడ్డుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

మున్సిపల్ వైస్‌చైర్మన్‌కు సన్మానం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీలో ఇటీవల ఎన్నుకోబడ్డ మున్సిపల్ వైస్‌చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావుకు మెప్మా సభ్యులందరూ కలిసి శాలువ కప్పి, పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. ఎల్లవేళలా మెప్మా సిబ్బందికి, ఆర్పీలకు సహకరిస్తూ ఎటువంటి సమస్యలున్న తక్షణమే

పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సి.ఎం.ఎం శ్రీధర్, సి.ఓ లు వెంకన్న, వెంకట నరసమ్మ, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో యోగాంధ్ర

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు కె.వి.ఆర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోయోగాతో మానసిక శారీరక ఆరోగ్యాలు పెంపొందించుకోవాలని పెనుగంచిప్రోలు యంఇఓ రవీందర్ నాయక్ అన్నారు. గురువారం పెనుగంచిప్రోలు కె.వి.ఆర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో వందలాది విద్యార్థులతో యోగా సాధన చేయించారు. ప్రధానోపాధ్యాయులు కె.జలజ ఆధ్వర్యంలో నిర్వహించారు. **నందిగామ :** నందిగామ నారాయణ ఈ - టెక్నో స్కూల్‌లో యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ కుమార్ స్వామి పేర్కొన్నారు.

పారిశుధ్య సిబ్బందే కీలకం

ప్రజా శక్తి - విజయవాడ సిటీ : బెజవాడ కనక దుర్గమ్మ సన్నిధి లో విధులు నిర్వహించే పారిశుధ్య సిబ్బంది పని తీరుపై ఆలయ ప్రతిష్ట ఆధారపడి ఉందని, ఎవరికి అప్పగించిన పాయింట్‌లో వారు చక్కగా పనిచేయాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ అన్నారు. గురువారం దేవస్థానంలో పని చేసే పారిశుధ్య సిబ్బందితో ఈవో తన ఛాంబర్లో సమావేశం అయ్యారు. ఆలయ పరిసరాలు శుభ్రంగా ఉంటేనే యాత్రికులు హర్షిస్తారని, ఆలయప్రతిష్ట పెరుగుతుందని, ముఖ్య మంత్రి కార్యాలయం నుండి యాత్రికుల నుంచి వస్తున్న ఐ వి ఆర్ ఎస్ ఫోన్ కాల్స్ లో కూడా ఆలయ శుభ్రత గురించే అడుగుతున్నందున అశ్రద్ధ వీడి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని కోరారు.

పిఎమ్ సూర్య ఘర్‌పై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : విద్యుత్ శాఖల ఆపరేషన్ విభాగం ఎన్‌టిఆర్ సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని ముత్తవరపు కళ్యాణమండపంలో పిఎమ్ సూర్యఘర్ గురించి రూరల్ విజయవాడ డివిజన్ సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో పి.ఎమ్ సూర్య ఘర్ పథకం గురించి వివరించారు. కిలోవాట్ కి సబ్సిడీ రూ.30 వేలు, 2 కిలోవాట్‌కి సబ్సిడి రూ.30 వేలు, 3 కిలోవాట్ కి సబ్సిడి రూ.78 వేలు అదనంగా బిసి వినియోగదారులకు రూ.20 వేలు, కేంద్ర పథకం కింద సబ్సిడీ ఇస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి విద్యుత్ వినియోగదారుడు సోలార్ కింద అప్లికేషన్ రిజిస్టర్ చేయించుకోవాలని కోరారు. సోలార్ ఘర్ వెళ్ళి ప్యానల్స్ పెట్టుకోవటం వలన విద్యుత బిల్లులో ఆదా అవటమే కాకుండా పర్యావరణాన్ని కూడా కాపాడుకోవచ్చన్నారు. సమావేశంలో విద్యుత్ శాఖ రూరల్ డివిజన్ ఈఈ వసంతరావు, ఇబ్రహీంపట్నం, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట డిఈఈలు జి గురు కిషోర్ సుధాకర్, స్టాలిన్, శ్రీనివాసరావు, డివిజన్ ఏఈలు, జెఈలు, ఈ ఆర్ ఓ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, సోలార్ ప్లాంట్ వెండర్స్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని నిరసన

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఇబ్రహీంపట్నం- జగదల్పూర్ జాతీయ రహదారిపై ఎ.కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో పది సంవత్సరాలుగా అసంపూర్తి నిర్మాణంలో ఉన్న రోడ్డును వెంటనే పూర్తి చేయాలని కోరుతూ సిఐటియు మండల, మహిళా సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం మండల కార్యదర్శి ఆళ్ళ అమ్మిరెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి రోడ్డు నిర్మాణంలో భాగంగా రామచంద్రాపురం గ్రామంలో గత 10 సంవత్సరాల నుండి రోడ్డు పెండింగ్‌లో ఉందని అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా రోడ్డు నిర్మాణం పూర్తి కావడం లేదన్నారు. గతంలో వైయస్సార్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కూడా రోడ్డు గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా కూడా రోడ్డు గురించి ఏ ప్రజా ప్రతినిధి గానీ అధికారులు గానీ పట్టించుకోవడంలేదని తెలిపి వాపోయారు. అనేక సందర్భాల్లో సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని ధర్నాలు, నిరసన కార్యక్రమాలు జరిగాయని, అయినప్పటికీ ప్రభుత్వాలు స్పందించట్లేదన్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం వల్ల పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు నరకయాతన

అనుభవిస్తున్నారని, వాహనాల తాకిడికి రోడ్డుపై దుమ్ము లేచి రోడ్డు పక్కన ఉన్న ఇళ్లలోకి పడి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. రోడ్డు గుంతలు గుంతలుగా ఉండటం వలన వాహనదారులకు తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి పానెం ఆనందరావు మాట్లాడుతూ 10 రోజుల్లో రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే గ్రామ ప్రజలతో కలిసి రోడ్డుపై వంట వార్పు పెట్టి రోడ్డు దిగ్బంధనం చేస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు శనగల రామకృష్ణారెడ్డి, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం నాయకులు ఆళ్ళ ఉమాదేవి, పంబి వెంకటేశ్వరరావు, తుళ్లూరు లక్ష్మయ్య, మేకల నాగరాజు, నాగలక్ష్మి, ప్రజాసంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గురుకులాల్లో మిగులు సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని రంగాపురం గ్రామపంచాయతీలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు గల ఖాళీలను ప్రవేశ పరీక్ష ద్వారా భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.తబిత తెలిపారు. 6వ తరగతిలో ఎస్‌సి - 3కి 1, బిసి -1, ఏడో తరగతిలో బిసి - సి1, ఒసి1, తొమ్మిదో తరగతిలో బిసి - 1 ఖాళీలు ఉన్నట్లు ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 25న జి.కొండూరు మండలం, కుంటముక్కల గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో పరీక్ష జరుగుతుందని మెరిట్ ప్రాతిపదికన సీట్లు కేటాయించనున్నట్లు ప్రధానోపాధ్యాయి **తిరువూరు :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘీక సంక్షేమ గురుకుల బాలురు పాఠశాలలో వివిధ తరగతుల్లో ఉన్న ఖాళీలకు విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎస్.రవిబాబు గురువారం విలేకర్లకు తెలిపారు. ఆరవ తరగతిలో బీసీ సి కి 4, బీసీ కి 2, ఏడవ తరగతిలో బీసీ -సికి 8, బిసికి 1, ఎస్టీకి 1, ఎనిమిదో తరగతిలో బిసి - సికి 8, బిసికి 1, ఎస్టీకి 1, తొమ్మిదో తరగ తిలో బిసి - సికి 9 చొప్పున ఖాళీలకు తిరువూరు మండలం, పరిసర ప్రాంత విద్యార్థులు తన గురుకుల పాఠశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 25న ఎ.కొండూరు మండలం, కృష్ణారావుపాలెం గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

ప్రజా శక్తి- విజయవాడ సిటీ: నవ జీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మాధకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని మాదక ద్రవ్యాల వినియోగంపై వ్యతిరేక ప్రచారంలో భాగంగా కబేళాలోని ప్రభుత్వ జూనియర్ (ఉర్దూ) కళాశాల విద్యార్థులు అధ్యాపక సిబ్బంది ఈగల్ టీం బందం భవానీపురం పోలీస్ విభాగం ఆధ్వర్యంలో 'డ్రగ్స్ కి శవయాత్ర' పేరిట దిష్టిబొమ్మతో ర్యాలీ, అనంతరం మానవహారాన్ని సితార సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. జిల్లా లీగల్ టీం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి ధనుంజయ్ నాయుడు నవజీవన్ బాల భవన్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ మర్రెడ్డి, మాట్లాడారు.

సబ్ ట్రెజరీ ఉద్యోగికి సత్కారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట సబ్ ట్రెజరీలో దాదాపు 10 సంవత్సరాల నుంచి జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న జి.రాము విజయవాడ బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనను సబ్ ట్రెజరీ సిబ్బంది గురువారం ఘనంగా సత్కరించారు. ట్రెజరీ సిబ్బంది, డిడిఒలు, జూనియర్ అకౌంటెంట్‌గా బదిలీపై విజయవాడ నుంచి వచ్చిన శృతిని ట్రెజరీ సిబ్బంది, డిడిఒలు ఆహ్వానించారు.

గేట్ వే ఆఫ్ అమరావతిగా మచిలీపట్నం

• మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): గేట్ వే ఆఫ్ అమరావతిగా మచిలీపట్నాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. 'బంగారు బందరు' సాకారం కోసం ఇప్పటికే పుర ప్రముఖులతో ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. దేశంలోనే మొట్టమొదటి రెండో మున్సిపాలిటీగా ఘనమైన చరిత్ర కలిగిన మచిలీపట్నం తర్వాతి కాలంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. కాకినాడ, చెన్నై, ముంబై, కలకత్తా వంటి పోర్టులు బందరు పోర్టు తర్వాత ఏర్పడినా అవి అభివృద్ధి చెందాయని, కానీ శతాబ్దాల క్రితమే పడవల తయారీకి నెలవుగా ఉండి బ్రిటీష్ కాలంలో అత్యంత వైభవంగా వెలుగొందిన బందరు పోర్టు వెనుకబడిపోయిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని, నియోజకవర్గ అభివృద్ధికి ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు వెళుతున్నామన్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో విద్య, వైద్య, ఉపాధి రంగాలను అభివృద్ధి చేసి బందరుకు సరికొత్త రూపం ఇవ్వనున్నామన్నారు. గిలకలదిండి కరగ్రహారం గ్రామాల మధ్య ప్రాంతంలో 300 ఎకరాల్లో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్కు నిర్మాణం, ఆక్వా సంబంధిత పరిశ్రమలు, అనుకరణ ఆభరణాల తయారీ, కలంకారీ, పడవల తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు భారీఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించనున్నామన్నారు. అలాగే కృష్ణాజిల్లాలోని ముడా పరిధిని సిఆర్‌డిఎ రాజధాని పరిధిలోకి తీసుకువచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించామన్నారు.

వచ్చే ఏడాది జూన్ నెలాఖరు నాటికి బందరు పోర్టు మొదటి దశ నిర్మాణం పూర్తి కానుందని, తద్వారా పోర్టు రవాణా కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయన్నారు. పోర్టు ఆధార పరిశ్రమలు ఏర్పాటు ద్వారా యువతకు మెండుగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. అలాగే మచిలీపట్నం - రేపల్లె మధ్య రైల్వే లైన్ ఏర్పాటుకు డిపిఆర్ సిద్ధం చేస్తున్నామని, దీనికి బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి ఎంతో కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. అలాగే జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దీనిలో భాగంగా మంగినపూడి బీచ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. మొదటి విడతలో బీచ్‌ను రూ.120 కోట్లతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. అలాగే సముద్రం వెంబడి రక్షణ గోడ నిర్మించనున్నామన్నారు. అలాగే ఇటీవల నిర్వహించిన బీచ్ ఫెస్టివల్ వల్ల సుమారు 15 లక్షల మంది పర్యాటకులు బీచ్‌ను సందర్శించినట్లు తెలిపారు. అలాగే జిల్లాలోని క్రీడాకారులందరికీ ఉపయోగపడే విధంగా అథ్లెటిక్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్, ఇతర క్రీడా కోర్టుల నిర్మాణానికి మచిలీపట్నం గోసంఘం సమీపంలో సుమారు రూ.50 కోట్ల వ్యయంతో మల్టీపర్పస్ స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. బందరులో డ్రైనేజీ వ్యవస్థ పూర్తి ప్రక్షాళనకు చర్యలు చేపట్టామన్నారు. దీనిలో భాగంగా రహదారులకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించామని చెప్పారు. అలాగే రహదారులపై పశువుల సంచారంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, దీనిని అధిగమించేందుకు మంగినపూడి బీచ్ ప్రాంతంలో పది ఎకరాలు కేటాయించి, పట్టించుకోని పశువులను అక్కడికి తరలిస్తామని తెలిపారు. జాతీయ కళాశాల సమీపంలోని డంపింగ్ యార్డ్ వద్ద పేరుకుపోయిన చెత్త తొలగింపునకు ఇప్పటికే చర్యలు చేపట్టామన్నారు.

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-అవనిగడ్డ: విద్యలో రాణించడం ద్వారానే ఉన్నత స్థాయి లభిస్తుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో జిల్లా ఫస్ట్ సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే కార్యాలయంలో జనసేన పార్టీ నాయకుడు గరికపాటి రామ్ వశిష్ట ఆధ్వర్యంలో గురువారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. బైపిసి మొదటి సంవత్సరంలో కారంకి గంగాభవాని 440 మార్కులకు 420 మార్కులూ, కాకర్ల వికాస్ సీఈసీ లో 500 మార్కులకు 480 మార్కులు సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా వారిద్దరిని ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి అభినందించారు. కారంకి గంగాభవాని విద్యాభ్యాసానికి తన వంతు ప్రోత్సాహం అందిస్తున్న జనసేన పార్టీ నాయకుడు గరికపాటి రామ్ వశిష్టను ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వి నరసింహారావు, ఎంపీటీసీ బొప్పన భాను, అధ్యాపకులు దుడ్డు కృష్ణారావు, సింగం దిలీప్ కుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

9న సమ్మెను జయప్రదం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-పామర్రు (పెదపారుపూడి): పెదపారుపూడి మండల సిఐటియు మూడో మహాసభ నవజీవన్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో గురువారం జరిగింది. గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి.అబ్రహం సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సభలో సిఐటియు జిల్లా నాయకులు ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకురావడం దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వం 8 గంటల పనిని 10 గంటలకు మార్చిందన్నారు. కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకు దోచిపెట్టేందుకే పాలకులు ఇటువంటి విధానాలను అవలంభిస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంలో జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం తొమ్మిది మందితో కమిటీ ఎన్నికైంది. మండల కార్యదర్శిగా ఉప్పలపాటి అనూష ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పామర్రు డివిజన్ కార్యదర్శి ఓ గంగాధర్, వెంకట రమణమ్మ, పద్మశ్రీ, టి సమాధానం, విజయ్ కుమారి, శిరీష పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు ఆర్‌సిపి రెడ్డి

దుర్గమ్మను దర్శించుకున్న కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై కొలువైన కనక దుర్గమ్మను ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ కుటుంబసమేతంగా గురువారం దర్శించు కున్నారు. దేవస్థాన అధికారులు, వేద పండితులు కలెక్టర్ దంపతులకు ఆలయమర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం దేవాలయాధికారులు శేష వస్త్రం, చిత్రపటం తీర్థప్రసాదాలను అందజేశారు.

దుర్గగుడి స్థలంలో ఆక్రమణల తొలగింపునకు చర్యలు

ప్రజా శక్తి - విజయవాడ సిటీ : శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం కనకదుర్గ నగర్‌లోని అర్జునవీధి నుంచి రథం సెంటర్ వెళ్లేదారిలో ఉన్న దేవస్థానం స్థలంలో సేవా కేంద్రం ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో దేవస్థానం స్థలం ఆక్రమణకు గురైన విషయాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ , మున్సిపల్ కమిషనర్లకు ఫిర్యాదు చేస్తూ ఈ 12 న లేఖవ్రాసిన సంగతి తెలిసిందే. ఈవో లేఖ కు స్పందన గా గురువారం మధ్యాహ్నం పశ్చిమ తహశీల్దార్, నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సర్వేయర్, రెవిన్యూ వీఆర్ఓ దుర్గ గుడి ఈవో శీనా నాయక్‌ను కలిశారు. రథం సెంటర్ సమీపంలోని సుధాకర్ హోటల్ వద్ద రూ.1,82,13,902కు అమ్మ వారి సొమ్ము వెచ్చించి దేవస్థానం ఈ స్థలం కొనుగోలు చేయగా, స్థలాన్ని ఆక్రమించుకొని ఆలయానికి విచ్చేసే యాత్రికులకు ఇబ్బంది కలిగించేలా వ్యాపారాలు చేస్తూన్నారని ఈవో పశ్చిమ తహశీల్దార్‌కు వివరించి, స్థలంకు సంబంధించిన రికార్డ్ చూపించారు. ఈవో ఆదేశాల ప్రకారం దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ రంగారావు ఆధ్వర్యంలో సిబ్బంది, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు ఆక్రమిత స్థలాన్ని పరిశీలించారు. రెండు రోజుల్లోగా సరిహద్దులు నిర్ణయించి, అమ్మవారి స్థలంలో ఆక్రమణలు తొలగిస్తామని రెవిన్యూ, మున్సిపల్ అధికారులు పేర్కొన్నట్లు దేవస్థానం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌కు సత్కారం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మున్సిపాలిటీలో నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ జి.లోవరాజును గురువారం నందిగామ ఆర్యవైశ్య సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పూలు, శాలువాతో సత్కరించారు.

పోక్సో కేసులో మూడేళ్ల జైలు

ప్రజాశక్తి - విజయవాడ : బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి పోక్సో కోర్ట్ జడ్జి వి.భవాని మూడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, రూ.20 వేలు జరిమానా విధించారు. మాచవరం పోలీసు స్టేషన్ పరిధిలో ఫిర్యాది తన కుటుంబంతో కలిసి జీవిస్తున్నట్లు, ఫిర్యాది ఫోటోగ్రాఫర్‌గా జీవనం సాగిస్తున్నట్లు, ఫిర్యాది భార్య టీచర్ జాబ్ కోసం శిక్షణ తీసుకునే క్రమంలో భద్రది కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం ఏరియాకు చెందిన బొల్లవరపు ప్రసాద్ (36 సం) అనే వ్యక్తి పరిచయం అయినట్లు తెలిపారు. గత డిసెంబర్ నెలలో ఇంటిలో ఒంటరిగా ఉన్న సమయంలో బాలికపై అసభ్యంగా ప్రవర్తించి ఎవరికైనా చెబితే చంపేస్తానని ప్రవర్తించాడని ఫిర్యాదు పేర్కొన్నారు. విచారణ అనంతరం నిందితుడు అయిన బొల్లవరపు ప్రసద్ (41 సం)పై నేరం రుజువైనందున జైలు, జరిమానా విధించారు.

విజయ సారథికి సత్కారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని 22వ వార్డు నాగమయ్య బజార్‌లో ఎంపిపిఎస్ స్కూల్లో ప్రధానోపాధ్యాయుడు విజయ సారథి బదిలీపై వెళుతున్న సందర్భంగా విజయ సారధిని, స్కూలుకి నూతనంగా ప్రధానోపాధ్యాయులుగా విచ్చేసిన చంద్రశేఖర్‌ను గురువారం వైసిపి జిల్లా కార్యదర్శి షేక్ జుబేరు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్టాఫ్ రమేష్, కోటి, పాల్గొన్నారు.

అనుమతి కొంత... తవ్వేది కొండంత

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం లక్ష్మీపురం వెంకమ్మ (అంకమ్మ) చెరువులో మట్టి దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. జలవనరుల శాఖ స్పెషల్ డివిజన్ కార్యనిర్వాహక అధికారి పి.గంగయ్య నుండి కొద్దిమేర అనుమతులు తీసుకుని అంతకు పదింతల మట్టిని తోడేస్తున్నారు. తిరువూరుకు చెందిన కందిమళ్ల శ్రీనివాసరావు, సుజాతలు లక్ష్మీపురం రెవెన్యూలో వారికున్న 1.98 ఎకరాల వ్యవసాయ భూమిని మెరక చేసుకునేందుకు చెరువులో నుండి 1250 క్యూబిగ్ మీటర్ల మేర 0.5 మీటర్ల లోతు వరకు మాత్రమే పూడిక మట్టిని తవ్వుకునేందుకు అనుమతి తెచ్చుకున్నారు. కానీ దానికి విరుద్ధంగా టిప్పర్లు, ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్నారు. భూమి మెరకకు తోలుకుంటూనే తిరువూరు, చుట్టుపక్కల భూముల మెరకకు, ఇళ్ల నిర్మాణాలకు, సరిహద్దు తెలంగాణ గ్రామాలకు మట్టిని తరలిస్తూ అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నారని కొంతమంది రైతులు ఆరోపిస్తున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల అండదండలున్నాయేమో అని గుసగుసలాడుతున్నారు. అనుమతి పత్రంలో పేరుకున్న నిబంధనల మేరకు చెరువులో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయా లేదా అనేది ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఈ విషయం మైనర్ ఇరిగేషన్ డిఇఇ కార్యాలయానికి ప్రజాశక్తి ఫోన్ చేసి అడగగా తిరువూరు మండలంలో నాలుగు చోట్ల మట్టి తవ్వకాలకు అనుమతిచ్చామని, పర్యవేక్షణ చేయటం ఎలా సాధ్యపడిందని ఫోన్ ఎత్తిన అధికారి సమాధానం చెప్పడం విశేషం. అనుమతి పత్రంలో నిబంధనలు పేరుకే ఉంటాయని, దానిని అడ్డుపెట్టుకుని కావలసినంత మట్టిని తవ్వి అమ్ముకోండని అక్రమార్కులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా ఉంది మైనర్ ఇరిగేషన్ అధికారుల సమాధానం.

గిరిజన ప్రాథమికోన్నత పాఠశాలను కొనసాగించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు యంపిడిఓ కార్యాలయం ఆవరణలో తొలగించిన ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేశారు. మండలంలో కొందరి అధికారుల స్వార్థం కోసం నాలుగు గ్రామాల్లో గల ప్రాథమికోన్నత పాఠశాలలను ఎంఇఒ మూసివేయించారని వారు ఆరోపించారు. ప్రధానంగా ధర్మవరప్పాడు తండా, వేదాద్రి, అగ్రహారం, రావిరాల గ్రామాల్లో గత విద్యా సంవత్సరం (2024-2025) వరకు ప్రాథమికోన్నత పాఠశాలలుగా కొనసాగాయని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఈ పాఠశాలను ఈ విద్యా సంవత్సరంలో డౌన్గ్రేడ్ చేసి, మోడల్ ప్రాథమిక పాఠశాలగా (1 నుండి 5 తరగతులు) మార్పివేశారని వారు తెలిపారు. ఈ ప్రాంతంలోని పాఠశాలలోని 6, 7, 8 తరగతులను తొలగించడం వల్ల ప్రస్తుతం ఉన్న పరిస్థితుల రీత్యా పొరుగూరు స్కూళ్ళకు వెళ్లేందుకు రాకపోకలకు సరైన సౌకర్యాలు లేవని ఆడపిల్లలను పొరుగు ప్రాంతంలోని స్కూల్‌కు పంపించడం ద్వారా ఆడపిల్లల తల్లితండ్రులు భయపడుతున్నందున స్కూల్ మాన్పించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన

ఆందోళన చేస్తున్న తల్లిదండ్రులు

విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఎడ్యుకేషన్ కమిషనర్ (రాష్ట్ర అధికారులు) దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు గింజుపల్లి రమేష్, జగ్గయ్యపేట మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, ధర్మవరపుపాడు తండా గ్రామ సర్పంచ్ గుగులోతు మనీ హుస్సేన్, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దేశ్వర్ హెల్త్‌కేర్ సెంటర్‌కు ఐఎస్ఒ గుర్తింపు

సర్టిఫికెట్ అందుకుంటున్న ఆస్పత్రి యాజమాన్యం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : గుండె జబ్బులకు అత్యున్నత శ్రేణి వైద్య సేవలందిస్తున్న పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటరుకు ఐఎస్ఒ 9001:2015 ధ్రువపత్రం లభించింది. నిర్దిష్ట ప్రమాణాలను కచ్చితంగా అనుసరిస్తూ సేవలందించి నందుకు గానూ ఈ ప్రతిష్టాత్మక సర్టిఫికేషన్ సాధ్యమైంది. ఈ సందర్భంగా సూర్యారావుపేటలోని పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్‌లో గురువారం ఓ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర మాజీ మంత్రి, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, విశ్వ హిందూ పరిషత్ నేషనల్ ట్రస్టీ పుట్టగుంట సతీష్ కుమార్ చేతులమీదుగా ఐఎస్ఒ 9001:2015 ధ్రువపత్రాన్ని హాస్పిటల్ అధినేత డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు అందుకున్నారు. ఈ సందర్భంగా కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ, డాక్టర్ పెద్దేశ్వరరావు మంచి మనసున్న వైద్యుడని, సామాన్య ప్రజలకు సైతం మెరుగైన గుండె వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చిన ఘనత ఆయనదేనని కొనియాడారు. అనంతరం, పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు మాట్లాడుతూ, అత్యాధునిక వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నామని, ఈ ప్రయాణంలో అనేక మైలురాళ్లను విజయవంతంగా అధిగమించామని అన్నారు. హాస్పిటల్ సీఈవో డాక్టర్ ఆకాశ్ పల్లెం మాట్లాడుతూ, 'కార్పొరేట్ క్వాలిటీ.. ఏన్ అఫర్డబుల్ రియాలిటీ' మోటోతో కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ నిర్వాహకులను అభినందించారు.

ఆస్తుల రీ సర్వేను ఉపసంహరించుకోవాలి

స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న సత్యబాబు

ప్రజా శక్తి - విజయవాడ సిటీ : ఆస్తి విలువ ఆధారిత పన్నుల భారలతో నడ్డి విరిగిన నగర ప్రజానీకంపై రీ సర్వేల పేరుతో రూ.40 కోట్ల రూపాయల అదనపు భారాలను మోపటానికి కూటమి ప్రభుత్వం సన్నద్ధమైందని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు ధ్వజమెత్తారు. 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో సిపిఎం బృందంతో కలిసి ఆయన గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా జనం ఇంటి పన్నుల భారాలతో సహా నెలవారీ విద్యుత్ బిల్లులు భారీగా వస్తున్నాయని సత్యబాబు దృష్టికి తీసుకు వచ్చారు. తెల్ల రేషన్ కార్డులు నెలరోజులు అవుతున్న ఆన్లైన్ చేయలేదని, ఒకవేళ ఆన్లైన్ చేసిన వాటిని రేషన్ కార్డుదారులకు మంజూరు చేయకుండా ఇబ్బంది పడుతున్నామని ఆయనతో పేర్కొన్నారు. అనంతరం సత్యబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆస్తి విలువ ఆధారిత ప్రకారం ఇంటి పన్నులు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన టీడీపీ నేతలు బాదుడే బాదుడు కార్యక్రమాల పేరిట నిరసన, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన సంగతి గుర్తు చేశారు. తల్లులందరికీ తల్లికి వందనం పథకం వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. జనంపై మోపిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలన్నారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసిన 50 రోజులవుతున్న నేటికీ మంజూరు చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. ఇక్కడ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు వస్తే ప్రజలు అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్ పర్యటనలో సిపిఎం నేతలు పి రాజు జి నాగరాజు. లక్ష్మీ పాల్గొన్నారు.

మోటూరు హనుమంతరావుకు నివాళి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : సిపిఎం అగ్రనేత మోటూరు హనుమంతరావు 24వ వర్ధంతి కార్యక్రమం పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో జరిగింది. సిపిఎం ఫ్లోర్ లీడర్ సత్యబాబు మాట్లాడుతూ మోటూరు హనుమంతరావు విద్యార్థి దశనుంచి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని దోపిడీ లేని సమాజం కోసం కమ్యూనిస్టుగా జీవితాంతం పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఇవి నారాయణ, నగర కమిటీ సభ్యులు బి.రాజు, ఎస్. సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నూతన వ్యవసాయ పద్ధతులతో మంచి ఫలితాలు

ప్రజాశక్తి - వత్సవాయి : నూతన ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని స్థానిక ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అన్నారు. వత్సవాయి మండలం, లింగాల గ్రామంలో లిపొలం పిలుస్తుందిలి కార్యక్రమం ఉద్యానవన శాఖ వారు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయిల్ ఫామ్ మెగా ప్లానిటేషన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మొక్కలు పంపిణీ చేస్తున్న వాహనాలు (ట్రాక్టర్లకు) జండా ఊపి ప్రారంభించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చని అన్నారు. వత్సవాయి ప్రాంతంలో 90 శాతం భూసారం కోల్పోయిందని ముందుగా పచ్చి రొట్ట విధానం ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చని అన్నారు. హార్టికల్చర్, అగ్రికల్చర్అధికారులు, రైతులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ ఆలయంలో వేలం

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి యున్న తిరుపతమ్మ దేవస్థానం భూమి మంగళవారం 18 ఎకరాలు వేలంపాట నిర్వహించగా 1,62,000 వచ్చినట్లు ఆలయ అధికారులు కిషోర్ కుమార్ తెలిపారు. సర్వే నంబర్ 50.51లో 18 ఎకరాలు మెరక భూమి ఉందని ఆ భూమి మూడు సంవత్సరాలు కలిపి వేలంపాట నిర్వహించినట్లు తెలిపారు. సర్వే నంబర్ 50.51లో ఆరు ఎకరాలకు మెరక భూమి గాను మూడు సంవత్సరాలు కలిపి పెనుగంచిప్రోలు వాస్తవ్యులు1. గింజుపల్లి వెంకటరమణ రూ, 54,000 కు, అదే సర్వే నంబర్లు ఆరు ఎకరాల మెరక భూమికి పెనుగంచిప్రోలు వాస్తవ్యులు 2. మందడపు చంద్రరావు రూ, 54,000 కు, అదే సర్వే నంబర్లు ఆరు ఎకరాల భూమికి పెనుగంచిప్రోలు వాస్తవ్యులు కందిమల్ల పుల్లారావు 54,000కు మూడు సంవత్సరాలకు గానూ పాడుకున్నారు. డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి, డిప్యూటీ చేయబడిన అధికారులు, ధర్మకర్తలు పాలక మండల సభ్యులు, సభ్యులు, పాట దారుల సమక్షంలో వేలంపాట నిర్వహించినట్లు తెలిపారు.

యోగాతో ఆరోగ్యం : కలెక్టర్

యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యే మండలి

ప్రజాశక్తి-మోపిదేవి: ప్రతి రోజు యోగా సాధన చేసి ఆరోగ్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అవనిగడ్డ శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ ఇతర అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులు, ప్రజలతో సామూహిక యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగా సాధనను చిన్నతనం నుంచే అలవాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో జీవితకాలం సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని, క్రమం తప్పకుండా సాధన చేయాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఇతర శారీరక వ్యాయామాలు చేసినప్పుడు కేవలం శరీరం మాత్రమే ప్రయోజనం పొందుతుందని, యోగ సాధనతో శరీరం మనసు రెండూ ఏకమై బహుళ ప్రయోజనాలు పొందుతామన్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఘంటసాల బౌద్ధ స్తూపం వద్ద, నాగాయలంకలో జల యోగాసనాలు, అదేవిధంగా నేడు అవనిగడ్డలో ప్రముఖ పుణ్యక్షేత్రం మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సమీపంలో యోగా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నాగాయలంక గ్రామంలో జల యోగాసనాలు నిర్వహించటం దేశంలోని మొట్టమొదటిదిగా భావిస్తున్నామన్నారు. అనంతరం యోగ విశిష్టతను తెలియజేస్తూ యార్లగడ్డ విద్యార్థులు వివిధ యోగ విన్యాసాలతో చిన్నారులు చేసిన అద్భుత నత్య ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బందరు ఆర్డిఓ కే స్వాతి, అవనిగడ్డ సబ్ డివిజన్ డిఎస్పీ టి విద్యశ్రీ, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, జిల్లా పర్యాటక శాఖ అధికారి జి రామలక్ష్మణరావు, మెప్మా పిడి సాయిబాబు, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ఈవో ప్రసాదరావు, ఐఆర్‌సిఎస్ కార్యదర్శి డాక్టర్ శంకర్నాథ్ ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పిటిసి ఎం మల్లికార్జునరావు, సర్పంచ్ నందిగం మేరీ రాణి, ఎంపీడీవో జంగం స్వర్ణ భారతి, తహసిల్దార్ మేడపాటి శ్రీవిద్య, ఆయుష్ శాఖ అధికారులు డాక్టర్ జావేద్ ఖాన్, వాహిని తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ

వసతి గృహంలో అదనపు గదుల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు, కాంట్రాక్టర్కు సూచించారు. ఎస్‌సి బాలికల సంక్షేమ వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ రూ.33.40 లక్షల వ్యయంతో నిర్మాణంలో ఉన్న అదనపు తరగతుల గదులను, మరుగుదొడ్లు, వంటగది మరమ్మతు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రస్తుతం ఉన్న గదుల కిటికీలకు బిగించిన ఇనుప వలలు స్వయంగా పరీక్షించి నాణ్యత సరిగా లేవని స్పష్టం చేస్తూ సరైనవి బిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌సి సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, వసతి గృహ సంక్షేమ అధికారి యాసం శివనాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్‌గా రామచంద్రరావు

ప్రజాశక్తి-గన్నవరం: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ గా జీవి రామచంద్రరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి కార్యదర్శిగా కూడా ఈయన బాధ్యతలను నిర్వహిస్తున్నారు. సాంకేతిక విద్యా శాఖలో వివిధ హోదాలలో వివిధ ప్రాంతాలలో ఆయన బాధ్యతలను నిర్వహించారు. ఇటీవల ప్రభుత్వ నిర్వహించినటువంటి ట్రాన్స్ఫర్స్‌లో నర్సీపట్నం నుంచి గన్నవరానికి బదిలీ అయినారు. స్థానికంగా ఇటీవల ఏర్పాటు చేసినటువంటి పాలిసెట్ కౌన్సిలింగ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతుల్ని అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి-నందివాడ: మండలంలోని జనార్ధనపురంలో రైతులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పంట పొలాల్లో హై టెన్షన్ విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు జెసిబి ద్వారా తవ్వకాలు మొదలుపెట్టారు. విషయం తెలిసి అడ్డుకునేందుకు వెళ్లిన రైతులను పోలీసులు, అధికారులు భారీ గేట్లను అడ్డంపెట్టి వారిని పొలంలోకి వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. ఎటువంటి సమాచారం ఇవ్వకుండా హై టెన్షన్ టవర్స్ ఏర్పాటుకై తవ్వకాలు మొదలుపెట్టడం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి, కొండపల్లి కుమార్ రెడ్డి, మలిరెడ్డి నాగభూషణరెడ్డి, గాదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

రైతులందరికీ అన్నదాత సుఖీభవ వర్తింపజేయాలి

ప్రజాశక్తి-బంటుమిల్లి: రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం గుండా బత్తుల ఆంజనేయులు భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల జాబితా ప్రకటించిందని, అందులో ఈకేవైసీ, ఇతర సాంకేతిక సమస్యల వల్ల నిలుపుదల చేయబడిన రైతులందరికీ అన్నదాత సుఖీభవ అమలు చేయాలని కోరారు. అలాగే కౌలు రైతులకు కూడా పథకాన్ని వర్తింపజేయాలన్నారు. సార్వా సీజన్ ప్రారంభమైందని, ఇంకా డ్రైనేజీలలో తూడు, కిక్కిరిసా మెదలైనవి వెంటనే యుద్ధ ప్రాతిపదికన తీయించాల కోరారు. మినుములు దాదాపు 60 శాతం వరకు రైతులు వద్దనే ఉన్నాయి, ప్రస్తుతం మార్కెట్లో ప్రైవేట్ వ్యాపారస్తులు క్వింటా 6,900 రూపాయలకే కొనుగోలు చేస్తున్నారని, ప్రభుత్వ నిర్ణయం ప్రకారం క్వింటా రూ.7,400కు కొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుజ్ఞానం జనార్దన్‌రావు, మలిశెట్టి శివరామ ప్రసాద్, లంకదాసుల అజయ్ ఘోష్, గౌరిశెట్టి వెంకటేశ్వరరావు, గౌరిశెట్టి నారాయణ రావు, గౌరిశెట్టి ప్రసాద్ పాల్గొన్నారు.

వికెఆర్ విద్యార్థుల యోగా ర్యాలీ

ప్రజాశక్తి-గన్నవరం: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భముగా గురువారం కేసరపల్లి వి. కె. ఆర్ కాలేజీ లో యోగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. యోగా ప్రాధాన్యత, శ్వాస మీద ధ్యాస, మంచి ఆరోగ్యం పొందడం గురించి వివరించారు. ప్రభుత్వం యోగాకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్, జాషువా, రాంబాబు, ఆర్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పామర్రు: యోగా సాధన తో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని పామర్రు ఎంపీడీవో కే.జ్యోతి అన్నారు.మండలపరిధి నిమ్మకూరులో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిమ్మకూరు వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో 180 మంది విద్యార్థులకు యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి.పద్మవాణి, హెచ్ఎం యం.లక్ష్మీలత, యం.శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కెయు సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో విశ్వ విద్యాలయం మరియు అనుబంధ కళాశాలలకు సంబంధించి పీజీ-2 సెమిస్టర్, పీజీ- 4 సెమిస్టర్, ఎంబిఎ-2 సెమిస్టర్, ఎంబిఎ 4 సెమిస్టర్, ఎంసీఏ -2 సెమిస్టర్, ఎంసీఏ సెమిస్టర్ 4, బీటెక్ - 4 సెమిస్టర్, బీటెక్ - 6 సెమిస్టర్, బి ఫార్మసీ -1 సెమిస్టర్, బి ఫార్మసీ 6 సెమిస్టర్, బి ఫార్మసీ 8 సెమిస్టర్, ఫార్మా-డి 4 సంవత్సరాలు, ఫార్మా-డి 5 సంవత్సరాలు రెగ్యులర్ ఫలితాలను, పీజీ ఎల్ ఎల్ ఎమ్ -3 సెమిస్టర్, బిపిడి/డిపిడి-1, 3 సెమిస్టర్, బీఈడీ స్పెషల్ బీఈడి -2 సెమిస్టర్, ఎల్ఎల్‌బి-3 సెమిస్టర్, బిఎఎల్ఎల్‌బి 3, 7 సెమిస్టర్ పునఃమూల్యాంకన ఫలితాలను గురువారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె రాంజీ, కులసచివ్ ఆచార్య ఎన్ ఉష విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా.పి.వీరబ్రహ్మాచారి తెలిపారు. పునఃమూల్యాంకనం కొరకు దరఖాస్తు చేసుకొనేవారు వచ్చే నెల ఒకటి వరకు వరకు వెబ్సైట్‌లో సూచించిన రుసుమును చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

జనసేనలో చేరికలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రగతికి చేస్తున్న కృషి నచ్చి జనసేన పార్టీలో చేరుతున్నట్లు వైసీపీ నాయకుడు పళ్ల లక్ష్మణస్వామి తెలిపారు. గురువారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సమక్షంలో లక్ష్మణస్వామి జనసేన పార్టీలో చేశారు. ఆయనతో పాటు మాజీ వార్డు సభ్యుడు రాజులపాటి శ్రీనివాసరావు, దేవనబోయిన సాంబశివరావు, పెద్దిబోయిన రంగారావు, విశ్వనాథపల్లి బాబూరావు జనసేన పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ జనసేన పార్టీ కండువాలతో స్వాగతం పలికారు.

యాజమాన్య పద్ధతులపై శిక్షణ

ప్రజాశక్తి-మొవ్వ: ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తల బృందం మొవ్వ మండలంలోని కాజ గ్రామంలో వరి పంటలో అధిక దిగుబడులకు సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సమన్వయకర్త డా. డి. సుధారాణి వరి పంటలో అధిక దిగుబడులు సాధించాలంటే విత్తన శుద్ధి కచ్చితంగా చేసుకోవాలి, రసాయన ఎరువులు తగ్గించుకొని, పురుగు మరియు తెగుళ్ళ మందులు అవసరం మేరకు మందులు వాడాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.యం. వెంకట లక్ష్మి, డా.కే.రేవతి, మండల వ్యవసాయ అధికారి సురేష్ నాయక్ పాల్గొన్నారు.

రీ సర్వేతో రైతులకు మేలు : కలెక్టర్

ప్రజాశక్తి-మోపిదేవి: భూముల రీ సర్వే వల్ల రైతులకు ఎంతో మేలు కలుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. గురువారం వెంకటాపురం గ్రామ సచివాలయాన్ని, అంగన్ వాడి ప్రీ ప్రైమరీ పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. తొలుత జిల్లా కలెక్టర్ వెంకటాపురం గ్రామ సచివాలయంలో రైతులతో రీ సర్వే గురించి ముఖాముఖి మాట్లాడారు. అన్నవరంలో జరుగుతున్న రీ సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ మొదట్లో చిన్న ఇబ్బందులు ఉంటాయని, రీ సర్వే పూర్తి అయితే రాబోయే రోజుల్లో భూ వివాదాలు సమస్యలు ఏమి ఉండవన్నారు. ఇది వరకు భూ రికార్డులు పకడ్బందీగా ఉండేవి కాదని, భూమిపైన వాస్తవంగా ఉన్న కొలతల ప్రకారం రికార్డులలో ఉండటం లేదన్నారు. ఇటువంటి భూ సమస్యలను పరిష్కరించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సమీపంలోని అంగన్వాడి ప్రీ ప్రైమరీ పాఠశాలను తనిఖీ చేశారు. ఆ సమయంలో భోజనం చేస్తున్న 8 మంది చిన్నారులను ఎంతో ఆప్యాయంగా పలకరించి అన్నము, సాంబారు ఎలా ఉన్నాయని వారిని అడిగి తెలుసుకున్నారు. బాగున్నాయని వారు చెప్పడంతో జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శ్రీవిద్య, ఎంపీడీవో స్వర్ణభారతి, వీఆర్వో వరప్రసాద్ పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉంటా

సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: రైతులకు అండగా ఉంటానని ఉమ్మడి కృష్ణాజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ చైర్మన్ బండి రామకృష్ణ అన్నారు. బుధవారం రాత్రి ఉమ్మడి కృష్ణాజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ చైర్మన్‌గా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్ననాటి నుంచి అనేక కష్టాలు పడి నిలదొక్కుకున్న తనకు రైతుల కష్టాలు తెలుసన్నారు. ఈ పదవి ద్వారా రైతులకు సేవ చేసే అవకాశం లభించిందన్నారు. అందరి సహకారంతో సంస్థను లాభాల బాటలో నడిపి రైతులకు మరింత అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నం పార్లమెంటు నియోజవర్గ ఎన్నికల కోఆర్డినేటర్‌గా రామకృష్ణ అహర్నిశలు కష్టపడి భారీ మెజారిటీతో కూటమి అభ్యర్థులు గెలుపొందడంలో కీలకపాత్ర పోషించారన్నారు. రామకృష్ణకు వచ్చిన పదవి మచిలీపట్నం జనసైనికులకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, యార్లగడ్డ వెంకట్రావు, మండలి బుద్ధ ప్రసాద్, ఎన్టీఆర్, కృష్ణా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, మార్కెట్ కమిటీ సొసైటీ మేనేజర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మచిలీపట్నం పురవీధులలో కార్యకర్తలు అట్టహాసంగా ఊరేగింపు నిర్వహించారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న బండి రామకృష్ణ

మోపిదేవి ఆలయంలో ఎస్‌పి పూజలు

ప్రజాశక్తి-మోపిదేవి: శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని గురువారం జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అవనిగడ్డ డిఎస్పి తాళ్లూరు విద్యశ్రీ, సిఐ యువకుమార్, మోపిదేవి ఎస్ఐ కెవి సత్యనారాయణ ఎస్పీ వెంట ఉన్నారు. దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు తిరువూరు విద్యార్థి

ప్రజాశక్తి - తిరువూరు : ఈ నెల 22 నుంచి 29 తేదీ వరకు కర్ణాటక రాష్ట్రం, దవనగిరిలో జరనున్న జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు తిరువూరు నాగార్జున జూనియర్ కళాశాల విద్యార్థిని ఎంపికైంది. తమ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని సువర్ణ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం పట్ల ప్రిన్సిపాల్ కె.శేషగిరి డైరెక్టర్లు సూరిబాబు, నరసింహారావులు బుధవారం ప్రత్యేకంగా అభినందించారు.

సంపూర్ణ అవగాహనతోనే ఎనీమియా నిర్మూలన

కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సంపూర్ణ అవగాహనతోనే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని నిర్మూలించవచ్చుని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. జూన్ 19 నుంచి పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రపంచ సికిల్ సెల్ దినం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం కొండపల్లి గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో సికిల్ సెల్ వ్యాధి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ అధికారులతో కలిసి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్-వ్యాధి సమగ్ర సమాచారానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు, మ్యాన్యువల్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2047కు ముందే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్‌లో భాగంగా వ్యాధికి సంబంధించి వివిధ వర్గాల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరముందన్నారు. సాధారణంగా ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాలు గుండ్రంగా ఉంటే సికిల్ సెల్ వ్యాధిలో ఈ కణాలు కొడవలి ఆకారంలో ఉంటాయని వివరించారు. ఈ వ్యాధి తల్లిదండ్రుల నుంచి అనువంశికంగా సంక్రమిస్తుందన్నారు. ఇది అంటు వ్యాధి కాదని, రక్త పరీక్ష ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చని అన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి ఉన్న వ్యక్తి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సకాలంలో గుర్తించి సరైన వైద్య సదుపాయాలు అందించడం ద్వారా రోగి జీవన నాణ్యతను పెంచొచ్చని పేర్కొన్నారు. రాబోవు తరాలకు వ్యాధి వ్యాపించకుండా నిరోధించాలంటే సరైన అవగాహన ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్‌పర్సన్ సిహెచ్.శ్రీనివాస్, డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం.సుహాసిని, డీటీడబ్ల్యూవో విజయశాంతి, ప్రోగ్రాం అధికారి డా.మాధవి, వైద్యాధికారులు డా.పద్మావతి, డా.విజయకుమార్, నోడల్ అధికారి డా.నవీనా, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

రెజ్లింగ్ పోటీలకు కుమార్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఈ నెల 20 నుంచి 23 వరకు మహా రాష్ట్రలోని నాగపూర్‌లో జరిగే అండర్ -15 జాతీయ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు బి.కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఎస్‌కెపివివి హిందూ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాస రావు తెలిపారు. ఇటీవల రాజమండ్రి లో జరిగిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో కుమార్ 41 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపిక య్యాడని తెలిపారు. జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల హిందూ హై స్కూల్ కమిటీ అధ్యక్షులు టి శేషయ్య, కరెస్పాం డెంట్ గోపిశెట్టి మల్లయ్య, కోశాధికారి జి బాబా విజయ్ కుమార్, కార్యదర్శి కెఎల్‌వి మోహన రావు, పాఠశాల పి ఇ టి ఎం.వి. సత్య ప్రసాద్ అభినందించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.